ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఫారెక్స్ కార్డును ఉపయోగించే ముందు దయచేసి ఈ క్రింది షరతులు మరియు నిబంధనలను జాగ్రత్తగా చదవండి. ఈ కార్డును ఉపయోగించడం ద్వారా, మీరు ఈ షరతులు మరియు నిబంధనలకు అంగీకరిస్తున్నారు మరియు సంబంధిత ఆర్‌బిఐ నిబంధనలు, ఆర్‌బిఐ యొక్క ఎక్స్ఛేంజ్ కంట్రోల్ రెగ్యులేషన్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ చట్టము, 1999 ('ది యాక్ట్'), క్రింద రూపొందించబడిన వర్తించే నియమాలు మరియు నిబంధనలన్నింటినీ ఎప్పటికప్పుడు సవరించబడే/ మార్పుచేర్పులు చేయబడే/వర్తించే విధంగా మరియు కాలానుగుణంగా ఏదైనా ఇతర సంబంధిత చట్టాల అమలుతో సమ్మతి వహించడానికి ఒప్పుకుంటున్నారు.

నిర్వచనములు:

1. **ఎటిఎం:** ప్రపంచవ్యాప్తంగా వీసా లోగోలను ప్రదర్శించే ఇతర బ్యాంకుల భాగస్వామ్య నెట్‌వర్క్ ద్వారా నిర్వహించబడే ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్లు.
2. **కార్డు:** ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ చే జారీ చేయబడిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఫారెక్స్ కార్డు.
3. **కార్డుదారు:** కార్డు ఎవరికైతే జారీ చేయబడిందో ఆ బ్యాంకు కస్టమరును తెలియజేస్తుంది. పుంలింగంలో ప్రస్తావించబడే అన్నింటిలోనూ స్త్రీ లింగం కూడా చేరి ఉంటుంది.
4. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్:** ఇది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడి, కంపెనీ మరియు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 క్రింద నెలకొల్పబడిన బ్యాంకింగ్ కంపెనీ అయిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌ను సూచిస్తుంది, దీని రిజిస్టర్డ్ కార్యాలయం కెఆర్ఎం టవర్, 79 అంతస్తు నంబర్ 1, హారింగ్టన్ రోడ్, చెన్నై, ఇండియాలో ఉంది. ("ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ " లేదా " బ్యాంక్")
5. **"మర్చంట్' లేదా "మర్చంట్ వ్యవస్థాపనలు":** అనగా, కార్డును స్వీకరించే/అంగీకరించే సంస్థలు ఎక్కడ నెలకొని ఉన్నా, అవి మరియు కార్డును స్వీకరించే ఇతర స్టోరు, దుకాణాలు, రెస్టారెంట్లు, విమానయాన సంస్థ, సంస్థలు మొదలైనవి కూడా చేరి ఉంటాయి.
6. **పిన్:** కార్డు నిర్వహణ కోసం కస్టమరుకు అందించబడిన స్వీయ-రక్షణ వెబ్ పోర్టల్ లింక్ నుండి కార్డుదారు రూపొందించుకున్న వ్యక్తిగత గుర్తింపు సంఖ్య.
7. **పిఒఎస్ టెర్మినల్:** మర్చంట్ వ్యవస్థాపనలలో పాయింట్ ఆఫ్ సేల్ ఎలక్ట్రానిక్ టెర్మినల్స్ విదేశాలలో (భారతదేశం, నేపాల్ మరియు భూటాన్ కాకుండా), లావాదేవీలను ప్రాసెస్ చేయగల సామర్థ్యం మరియు ఇతర విషయాలతోపాటు, కార్డుదారు తన ప్రయాణ నిధులను ఉపయోగించి కొనుగోళ్లు చేయవచ్చు.

8. **భాగస్వామ్య నెట్‌వర్క్:** ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ యాజమాన్యంలో లేని ఎటిఎమ్‌లు, ఐతే ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జారీ చేసిన కార్డులను ఆమోదించేవి.
9. **లావాదేవీలు:** కార్డును ఉపయోగించి ఎటిఎమ్ ల నుండి నగదు ఉపసంహారణలు మరియు/లేదా మర్చంట్ వ్యవస్థాపనలలో మరియు/లేదా ఇ-కామర్స్ సైట్‌లో చేసిన కొనుగోళ్లు.

కార్డు కొరకు అర్హత

1. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌తో పొదుపు ఖాతాను కలిగి ఉన్న భారతీయ పౌరులు ఎవరైనా భారతదేశంలోని ఏదైనా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బ్రాంచ్ ద్వారా కార్డు జారీ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు.
2. కార్డును జారీ చేయడం అనేది, కార్డు దరఖాస్తుదారు వర్తించే చట్టాలు (విదేశీ మారక నిర్వహణ చట్టం, 1999తో సహా), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా కాలానుగుణంగా అమలులో ఉన్న ఏదైనా చట్టం క్రింద ఇతర సముచితమైన ప్రాధికార సంస్థచే జారీ చేయబడిన నియమాలు, నిబంధనలు మరియు నిర్దేశాల సమ్మతి వహింపుకు లోబడి ఉంటుంది.
3. కార్డు కోసం దరఖాస్తుదారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ చే ఆవశ్యకమైన విధంగా సంతకం చేసిన దరఖాస్తు ఫారమును నింపి, పూర్తి చేసి సమర్పించాలి మరియు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ చే ఆవశ్యకమైన లేదా అవసరమైనట్టి అన్ని పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

చెల్లుబాటు

ఈ కార్డు ముద్రించబడిన తేదీ నుండి 5 సంవత్సరాల వరకు (MM/YY) చెల్లుబాటు అవుతుంది మరియు అది బదిలీ చేయబడదు.

కార్డు యొక్క యాక్టివేషన్

1. LRS (లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్) పరిమితి లోపున పడే లావాదేవీ, బ్యాంక్ యొక్క కేంద్రీయ కార్య వ్యవహారాల బృందముచే ఆమోదం, కస్టమర్ ఖాతా నుండి మొత్తాన్ని విజయవంతంగా డెబిట్ చేయడం మరియు కార్డుకు లోడ్ చేయబడిన కరెన్సీతో సహా అన్ని షరతులు నెరవేరిన తర్వాత కార్డు యాక్టివేట్ అవుతుంది. ఆ తర్వాత కస్టమరు స్వీయ-రక్షణ వెబ్ పోర్టల్ ద్వారా కార్డును యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. కార్డు జారీ చేయబడిన మీదట, కార్డుదారుకు ఫారెక్స్ నిధుల మొత్తాన్ని నిర్ధారిస్తూ కార్డుదారుకు SMS (ఈ నిబంధన ప్రయోజనం కోసం ఒక "SMS" అంటే అతని/ఆమె రిజిస్టర్డ్ ఇండియన్ మొబైల్ ఫోన్ నంబర్ ద్వారా పంపిన అనుకూలీకృత సందేశాలను సంక్షిప్త సందేశ సేవగా చేర్చడం) పంపించడానికి బ్యాంక్

ప్రయత్నిస్తుంది. బ్యాంకు తనకు సముచితమని భావించినట్లయితే ఏ సమయంలోనైనా అటువంటి సదుపాయాన్ని ఉపసంహరించుకోవచ్చు.

కార్డు యొక్క వాడకము

1. ఇండియా, నేపాల్ మరియు భూటాన్ మినహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ ఎటిఎంలోనైనా ఫారెక్స్ నిధులను అందుబాటు చేసుకోవడానికి ఈ కార్డును ఉపయోగించవచ్చు. ఫారెక్స్ నిధులను ఉపసంహరించుకోవడానికి, కార్డుదారు తన కార్డును ఎటిఎం లోనికి జొప్పించి, పిన్ మరియు కావలసిన ఫారెక్స్ నిధుల మొత్తాన్ని ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అట్టి వాడకం జరిగిన మీదట కార్డును తిరిగి తీసుకోవాల్సి ఉంటుంది.
2. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ మరియు మర్చంట్ వ్యవస్థాపనలు ఏ కారణం చేతనైనా కార్డు వాడకాన్ని తిరస్కరించవచ్చు అనే షరతుకు లోబడి, ఇండియా, నేపాల్ మరియు భూటాన్ మినహా ఇతర దేశాలలోని మర్చంట్ వ్యవస్థాపనలలో విధించే ఛార్జీలను చెల్లించడానికి కూడా కార్డుదారు ఈ కార్డును ఉపయోగించవచ్చు. కార్డుతో చేయబడిన ప్రతి కొనుగోలు మొత్తము లేదా ఫారెక్స్ నిధుల ఉపసంహరణ మొత్తము కార్డుదారు యొక్క ఫారెక్స్ నిధుల నుండి వెంటనే డెబిట్ చేయబడుతుంది. అభ్యర్థించిన లావాదేవీని నిర్వహించడానికి తగినంత మొత్తములో ఫారెక్స్ నిధులు లేని పక్షములో, అట్టి లావాదేవీ ఆదరించబడదు.
3. కార్డుదారు విదేశీ కరెన్సీలో (ఇండియా, నేపాల్ మరియు భూటాన్ మినహా) చేసిన ఆన్‌లైన్ కొనుగోళ్లకు ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లలో కొనుగోళ్లు చేయడానికి కూడా కార్డును ఉపయోగించవచ్చు, అది ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ మరియు ఈ-కామర్స్ సైట్‌లు ఏ కారణం చేతనైనా కార్డు వాడకాన్ని తిరస్కరించవచ్చు అనే షరతుకు లోబడి ఉంటుంది. కార్డుతో చేయబడిన ప్రతి కొనుగోలు మొత్తము లేదా ఫారెక్స్ నిధుల ఉపసంహరణ మొత్తము కార్డుదారు యొక్క ఫారెక్స్ నిధుల నుండి వెంటనే డెబిట్ చేయబడుతుంది. అభ్యర్థించిన లావాదేవీని నిర్వహించడానికి తగినంత మొత్తములో ఫారెక్స్ నిధులు లేని పక్షములో, అట్టి లావాదేవీ ఆదరించబడదు.
4. కార్డు కోసం దరఖాస్తుదారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ చే ఆవశ్యకమైన విధంగా సంతకం చేయబడిన దరఖాస్తు ఫారమును నింపి, పూర్తి చేసి సమర్పించాలి మరియు తదుపరిగా బ్యాంకుకు అవసరమైన లేదా ఆవశ్యకమైనట్టి డాక్యుమెంట్లు అన్నింటినీ సమర్పించాల్సి ఉంటుంది. విదేశీ మారక ద్రవ్యంలో లావాదేవీ కొరకు చెల్లింపు చేయాల్సి ఉన్న చోట, ఈ కార్డును ఇంటర్నెట్ పై ఎలక్ట్రానిక్ లావాదేవీ కోసం కూడా ఉపయోగించవచ్చు. కార్డుదారు ఏ సమయంలోనైనా కార్డును తిరిగి అప్పగించవచ్చు మరియు బ్యాంకుచే సూచించబడిన రీఫండ్ ఫారమును పూరించి మరియు బ్యాంకుకు అవసరమైనట్టి ఇతర డాక్యుమెంట్లను పూరించడం ద్వారా కార్డులో అందుబాటులో ఉన్న ఫారెక్స్ నిధుల బ్యాలెన్స్‌ను తిరిగి పొందవచ్చు. రీఫండ్ చేయబడే రోజున అమలులో ఉన్న వర్తించే కరెన్సీ మార్పిడి రేట్ల ప్రకారం, భారతీయ రూపాయలలో మాత్రమే రీఫండ్ చేయబడుతుంది. ఒకవేళ కార్డుపై ఏదైనా పరిష్కరించబడని లావాదేవీ ఉన్న పక్షములో, కార్డుదారు

రీఫండ్ ఆదరించబడే ముందుగా ముప్పై (30) రోజులు వేచి ఉండాల్సి ఉంటుంది. ఈ షరతులు మరియు నిబంధనలలో పేర్కొన్నది కాకుండా ఇతరత్రా ఏదైనా అనధికారిక ప్రదేశంలో లేదా మరే ఇతర ప్రయోజనం కోసమైనా కార్డును ఉపయోగించడం కచ్చితంగా నిషేధించబడింది మరియు దాని ఫలితంగా బ్యాంకుచే కార్డు రద్దు చేయబడటానికి దారితీయవచ్చు. ఇండియా, నేపాల్ మరియు భూటాన్ దేశాలలో విదేశీ కరెన్సీ లావాదేవీలకు చెల్లింపులు చేయడానికి కార్డును ఉపయోగించకూడదు. కార్డు పోగొట్టుకోవడం వల్ల లేదా కార్డును అనధికారికంగా ఉపయోగించడం వల్ల లేదా కార్డును రద్దు చేయడం వల్ల కార్డుదారుకు కలిగే ఏదైనా ప్రత్యక్ష లేదా పరోక్ష నష్టానికి బ్యాంక్ బాధ్యత వహించబోదు.

5. ఈ కార్డు ద్వారా కార్డుదారు ఎటిఎం ల నుండి విత్‌డ్రా చేయడం ద్వారా ఫారెక్స్ నిధులను నగదు రూపంలో పొందగలుగుతారు మరియు/లేదా ఎటిఎం లలో కార్డులోని బ్యాలెన్స్/ల గురించి సమాచారాన్ని నిర్ధారించుకుంటారు (లేదా పిఓఎస్ టెర్మినల్స్ ద్వారా మర్చంట్ వ్యవస్థాపనలలో చెల్లింపులు చేస్తారు). ఇండియా వెలుపల ఉన్న ఎటిఎం లో కార్డుతో విత్‌డ్రా చేసుకునే నగదు, ఉపసంహారణలు జరిగే ఎటిఎం ని కలిగి ఉన్న/ నిర్వహించే షేర్డ్ నెట్‌వర్క్ అనుమతించిన కరెన్సీలో ఉండాలి. కార్డుదారు ఖాతా ఉన్న కరెన్సీలో సమానమైన మొత్తాన్ని, ఏవైనా అదనపు ప్రాసెసింగ్ ఛార్జీలు, మార్పిడి ఛార్జీలు లేదా ఏవైనా ఇతర రుసుములకు లోబడి, అటువంటి లావాదేవీలకు సంబంధించి నెట్‌వర్క్ అంతర్జాతీయ నిబంధనల ప్రకారం ఏదైనా వసూలు చేయబడితే, బ్యాంకు కార్డుదారు ఫారెక్స్ నిధులకు డెబిట్ చేస్తుంది.
6. కార్డుదారులు అత్యవసర, వైద్య మరియు ప్రయాణ సహాయత మరియు బ్యాంకుచే ఎప్పటికప్పుడు పేర్కొనబడినట్టి ఇతర సేవలను కూడా పొందవచ్చు. అటువంటి సేవలను బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు ఏ సమయంలోనైనా ఉపసంహరించుకోవచ్చు, నిలిపివేయవచ్చు, రద్దు చేయవచ్చు, ఆపివేయవచ్చు మరియు/లేదా ముగించవచ్చు.
7. బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, బాహ్య సేవా ప్రదాత/ల లేదా ఏజెంట్/ల యొక్క సేవలను మరియు తన ఉత్పత్తులకు సంబంధించి కావలసిన లేదా అవసరమైన షరతులపై వినియోగించుకోవచ్చు.

కార్డు వాడకంపై పరిమితులు

1. వ్యక్తిగత కార్డుదారులకు జారీ చేయబడే ఏదైనా కార్డు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/బ్యాంక్ యొక్క స్వంత మార్గదర్శకాలు మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలకు లోబడి, ఎప్పటికప్పుడు బ్యాంక్ చే పేర్కొనబడిన గరిష్ట వ్యయ పరిమితికి లోబడి ఉంటుంది.

2. అటువంటి పరిమితులు/నిర్బంధాల గురించి కార్డుదారుకు నిర్ధారణగా చెప్పడం లేదా తెలియజేయడానికి బ్యాంక్ బాధ్యత వహించదు మరియు ఈ పరిమితులు, నిర్బంధాలు లేదా ఎటిఎం లు, షేర్డ్ నెట్‌వర్క్‌లు మరియు/లేదా మర్చంట్ వ్యవస్థాపనలలో కోరిన లావాదేవీల మధ్య ఏకరూపత లేకపోవడం వల్ల కార్డుదారుచే ఎదుర్కొనబడిన ఏదైనా నష్టానికి బ్యాంక్ బాధ్యత వహించబోదు.
3. ఏదైనా లావాదేవీని ప్రభావితం చేయడానికి, కార్డును రోజువారీ లేదా నిర్దిష్ట వ్యవధిలో వాడకం ద్వారా ఉపయోగించబడే ఫారెక్స్ నిధుల మొత్తాన్ని పరిమితం చేసే లేదా తగ్గించే హక్కు బ్యాంకుకు ఉంటుంది. అందుకు అదనంగా, ఎటిఎం లు, షేర్డ్ నెట్‌వర్క్‌లు మరియు/ లేదా మర్చంట్ వ్యవస్థాపనలు కూడా కార్డును ఉపయోగించడం ద్వారా ప్రభావితమయ్యే లావాదేవీల సంఖ్యను పరిమితం చేయవచ్చు లేదా నిర్బంధం చేయవచ్చు. ఈ పరిమితులు ప్రతి ఎటిఎం, షేర్డ్ నెట్‌వర్క్ మరియు /లేదా మర్చంట్ వ్యవస్థాపనకు మారుతూ ఉంటాయి. అటువంటి పరిమితులు/నిర్బంధాల గురించి కార్డుదారుకు నిర్ధారణ చేయడం లేదా తెలియజేయడం బ్యాంకు యొక్క బాధ్యత అయి ఉండదు మరియు ఈ పరిమితులు, నిర్బంధాలు లేదా ఎటిఎం లు, షేర్డ్ నెట్‌వర్క్‌లు మరియు/లేదా మర్చంట్ వ్యవస్థాపనలలో కోరిన లావాదేవీల మధ్య ఏకరూపత లేకపోవడం వల్ల కార్డుదారు ఎదుర్కొనే ఏదైనా నష్టానికి బ్యాంకు బాధ్యత వహించబోదు.
4. ఫారెక్స్ నిధులకు సంబంధించి బ్యాంక్ కార్డుదారుకు ఎటువంటి వడ్డీ, పరిహారం లేదా ఏదైనా ప్రయోజనం/బోనస్ చెల్లించదు మరియు ఫారెక్స్ నిధులు కార్డుదారు బ్యాంకులో (లేదా మరే ఇతర వ్యక్తితో) డిపాజిట్ గా భావించబడవు లేదా కార్డుదారుకు ఏదైనా ఓవర్‌డ్రాఫ్ట్/క్రెడిట్ సౌకర్యాన్ని కల్పించవు. కార్డుదారు ఎప్పటికప్పుడు కాలానుగుణంగా అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలతో సమ్మతి వహించకపోవడం వల్ల ఉత్పన్నమయ్యే లేదా సంబంధితంగా జరిగే ఏదైనా ప్రత్యక్ష, పరోక్ష లేదా పర్యవసాన నష్టం లేదా దెబ్బ తినడానికి బ్యాంక్ బాధ్యత వహించబోదు. కార్డు వాడకం వల్ల లేదా పర్యవసానంగా ఉత్పన్నమయ్యే మరియు/లేదా కార్డుదారు కాలానుగుణంగా ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలతో సమ్మతి వహించకపోవడం వల్ల కలిగే అన్ని నష్టబాధ్యతలు, చర్యలు, క్లెయిములు, బకాయిలు మరియు వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటి నుండి బ్యాంకును నష్టపరిహార రహితంగా ఉంచడానికి కార్డుదారు ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.
5. కాలానుగుణంగా ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలతో సమ్మతి వహించకపోవడం వల్ల గానీ లేదా ఇతరత్రా గానీ కార్డు రద్దు చేయబడినా (లేదా దాని వాడకం నిలిపివేయబడినా), కార్డు యొక్క ఏదైనా వాడకం/వాడకానికి ప్రయత్నించడం, కార్డు ఆదరించబడకపోవడం లేదా మరేదైనా జరిగినా బ్యాంకు బాధ్యత వహించదు. రద్దు చేయబడిన (మరియు/లేదా ఆపివేయబడిన)

IDFC FIRST Bank
ALWAYS YOU FIRST

కార్డును సమర్పించినప్పుడు దానిని ఆదరించగా కలిగిన ప్రమాదం ఆ వ్యక్తికి మరియు/లేదా వ్యక్తిగతంగా కార్డుదారుకు ఉంటుంది.

ఒకే కరెన్సీలో ఏ వ్యక్తి కూడా బహుళ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోలేరు లేదా పొందలేరు. కార్డుదారు మునుపటి సందర్భాలలో ఎప్పుడైనా కార్డును పొంది ఉన్న పక్షములో, ఏదైనా సమయంలో, కార్డుదారుకు జారీ చేయబడిన చివరి కార్డును బ్యాంక్ రద్దు చేసి ఉంటే లేదా ఆపి వేసి ఉంటే తప్ప అది చెల్లుబాటు అవుతుంది మరియు క్రియాత్మకంగా ఉంటుంది.

ఆర్థిక చట్టం, 2020 నిబంధన ప్రకారం మూలం వద్ద సేకరించుకోబడిన పన్ను (TCS) వర్తిస్తుంది. మరిన్ని వివరాల కోసం, దయచేసి ఇచ్చిన లింక్‌లోని తరచుగా అడిగే ప్రశ్నలను చూడండి: : ఫారెక్స్ కార్డ్ - బహుళ కరెన్సీ ఆప్షన్లతో ఫారెక్స్ ట్రావెల్ కార్డు కొనండి | ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్

TCS Applicability on Forex Card	
As per Income Tax Act 1961, w.e.f 1st October 2020, bank is required to collect Tax at Source (TCS) on your LRS transactions including Forex Card and remittances	
Nature Of Remittances	**TCS%**
Education expense financed through a loan	0.5% in excess of INR 7 lakhs in a financial year
Education expense not financed through a loan	5% in excess of INR 7 lakhs in a financial year
Overseas Tour Package	5% of the entire amount loaded in Forex Card. Note: There is no 7 lakh threshold, all transactions are applicable for TCS
For any other purpose (including Personal Travel)	5% in excess of INR 7 lakhs in a financial year

లావాదేవీల యొక్క రికార్డులు మరియు స్టేట్‌మెంట్లు

1. ఎటిఎం లేదా షేర్డ్ నెట్‌వర్క్ మరియు/లేదా మర్చంట్ వ్యవస్థాపన/ఈకామర్స్ వెబ్‌సైట్‌ల ద్వారా కార్డుదారు లావాదేవీని పూర్తి చేసిన మీదట, అట్టి లావాదేవీ కోసం ఉపయోగించే ఎటిఎం లేదా షేర్డ్ నెట్‌వర్క్ మరియు/లేదా మర్చంట్ వ్యవస్థాపన మరియు/లేదా ఈకామర్స్ వెబ్‌సైట్‌ల ద్వారా అందుకున్న ఏవైనా రసీదులు/రికార్డులు ఏవైనా ఉంటే వాటిని పొంది నిర్ధారించుకునేలా కార్డుదారు చూసుకోవాలి. అట్టి ఎటిఎం, షేర్డ్ నెట్‌వర్క్ మరియు/లేదా మర్చంట్ వ్యవస్థాపన మరియు/లేదా ఈకామర్స్ వెబ్‌సైట్‌లలో కార్డును ఉపయోగించినప్పుడు వచ్చినట్టి రసీదులు/రికార్డు బ్యాలెన్స్ ఉన్న ఫారెక్స్ నిధులను చూపించవచ్చు. కార్డుదారు స్వీయ-రక్షణ పోర్టల్ లోనికి లాగిన్ కావడం ద్వారా లేదా బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేయడం ద్వారా లభ్యతలో ఉన్న బ్యాలెన్స్ ఫారెక్స్ నిధులకు సంబంధించిన సమాచారాన్ని కూడా పొందవచ్చు.

2. కార్డుదారు స్వీయ-రక్షణ పోర్టల్ లోనికి లాగిన్ కావడం ద్వారా నెలవారీ లావాదేవీల స్టేట్‌మెంటును పొందవచ్చు, అటువంటి నెలవారీ లావాదేవీ స్టేట్‌మెంట్ అభ్యర్థన ఆలస్యం లేదా అందకపోవడానికి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బాధ్యత వహించదనే నిబంధనకు లోబడి ఈ అభ్యర్థన వాస్తవ -సమయ ప్రాతిపదికన ప్రక్రియ జరపబడుతుంది.

లోపాలు, ప్రశ్నలు లేదా ఫిర్యాదులు

1. కార్డు లేదా నెలవారీ స్టేట్‌మెంట్లకు సంబంధించి ఏవైనా ప్రశ్నలు లేదా ఫిర్యాదులు ఉంటే, **కార్డుదారు బ్యాంకు కస్టమర్ కేర్‌కు 1800 10 888 (ఇండియాలో ఉన్నప్పుడు)** లేదా బ్యాంకు వెబ్‌సైట్ పై ప్రచురించబడిన సంబంధిత భౌగోళిక ప్రాంతాల టోల్ ఫ్రీ నంబర్లకు ఎప్పటికప్పుడు కాల్ చేయవచ్చు. తదుపరిగా, ఏదైనా వివాదం లేదా ఏదైనా ఫిర్యాదు విషయంలో, బ్యాంకు ఫిర్యాదును/వివాదాన్ని దర్యాప్తు చేయడానికి మరియు తగిన విధంగా స్పందించడానికి/పరిష్కరించడానికి వీలుగా కార్డుదారు బ్యాంకుకు పూర్తి మరియు సరైన వివరాలను లిఖితపూర్వకంగా అందించాల్సి ఉంటుంది.
2. పైన లేదా కార్డు వెనుక వైపున కనబరచబడిన కస్టమర్ కేర్ నంబర్ బ్యాంకు యొక్క స్వంత విచక్షణ మేరకు మార్పుకు లోబడి ఉంటుంది.
3. అటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలలో కార్డుదారు ఈ క్రింది సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది:
   i. కార్డుదారు యొక్క పేరు, చిరునామా మరియు కార్డ్ కిట్ నంబరు
   ii. లావాదేవీ మరియు/లేదా ఫిర్యాదు యొక్క వివరణాత్మక వివరణ (లావాదేవీ తేదీ మరియు ఎటిఎం/మర్చంట్ వ్యవస్థాపన స్థానంతో సహా) మరియు కార్డుదారు లావాదేవీని వివాదం చేయడానికి లేదా ప్రశ్న లేదా ఫిర్యాదును లేవనెత్తడానికి ఆధారం లేదా కారణం; మరియు
   iii. లావాదేవీ మొత్తము
4. ఈ విషయం యొక్క దర్యాప్తు లేదా పరిష్కారం కోసం బ్యాంకుకు ఏదైనా తదుపరి సమాచారం/డాక్యుమెంట్ అవసరమైన సందర్భములో, కార్డుదారు దానిని అందించడానికి ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు. విచారణ గనక కార్డుదారును సంతృప్తి పరచడానికి పరిష్కారం కానప్పుడు, బ్యాంకు తన దర్యాప్తు ఫలితాలు మరియు/లేదా ఫిర్యాదు యొక్క పరిష్కార విధానం, ఏదైనా ఉంటే, కార్డుదారుకు వ్రాతపూర్వకంగా లేదా ఇతరత్రా సలహా ఇవ్వవచ్చు.

కార్డు యొక్క భద్రత మరియు వ్యక్తిగత గుర్తింపు సంఖ్య (పిన్)

1. కార్డుదారు పిన్ యొక్క గోప్యత, భద్రత మరియు రక్షణను నిర్వహించుకుంటారు మరియు పిన్ యొక్క గోప్యత, భద్రత లేదా రక్షణను పాటించడంలో విఫలమైతే కార్డుదారు కార్డుపై బాధ్యత వహించాల్సి వస్తుందని గమనించండి. కార్డుదారు తన పిన్‌ను ఎవరికీ వెల్లడించకుండా చూసుకుంటారు మరియు ఎటిఎం లేదా పిఓఎస్ టెర్మినల్ పై తన పిన్ ఎంటర్ చేయడాన్ని ఇతరులు చూడకుండా ఉండటానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. కార్డుదారు తన పిన్‌ను గుర్తుంచుకోవాలనీ మరియు దాని యొక్క ఎటువంటి వ్రాతపూర్వక రికార్డును నిర్వహించకూడదని సిఫార్సు చేయబడింది, కనీసం అది ఎవరైనా మూడవ వ్యక్తికి అందుబాటులో లేకుండా ఉంచుకోవాలి. ఈ పిన్ నంబర్‌ను ఏ పరిస్థితులలోనూ లేదా ఏ విధంగానైనా సరే లేదా ఇతరత్రా బ్యాంకు సిబ్బందికి లేదా మర్చంట్ వ్యవస్థాపనల సిబ్బందితో సహా వారికి మాత్రమే పరిమితం కాకుండా ఎటువంటి మూడవ పక్షానికీ వెల్లడి చేయకూడదు.
2. కార్డుదారు కార్డు మరియు పిన్ యొక్క భద్రతను పాటించడంలో విఫలమైన పక్షములో, కార్డును అనధికారికంగా వాడటం వల్ల కలిగే ఏవైనా నష్టాలను (ఫారెక్స్ నిధులను సంపూర్ణంగా లేదా కొంత భాగాన్ని కోల్పోవడం సహా) కార్డుదారు మాత్రమే భరించాల్సి ఉంటుంది. పిన్‌ను రక్షించుకోవడానికి కార్డుదారు సముచితమని భావించే ఇతర చర్యలతో పాటుగా, ఈ క్రింది జాగ్రత్తలను పాటించాలనీ/ అనుసరించాలని కార్డుదారుకు బ్యాంక్ సిఫార్సు చేస్తుంది:

   I. కార్డుదారు పిన్ ని ఏ ఒక్కరికీ వెల్లడించకూడదు.
   II. ఎటిఎం లో పిన్ ఎంటర్ చేస్తున్నప్పుడు ఎవరూ దానిని చూడకుండా నివారించడంలో కార్డుదారు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.
   III. కార్డుదారుడు పిన్ నంబరును జ్ఞాపకం ఉంచుకుని, దాని రికార్డును నాశనం చేయాలి మరియు మూడవ వ్యక్తి/పక్షం దానిని ప్రాప్యత చేసుకోకుండా నివారించడానికి గాను ఎక్కడా దానిని వ్రాతపూర్వకంగా ఉంచకూడదు.

బీమా

పాలసీ జారీలు, డాక్యుమెంటేషన్‌లో సహాయత, సమాధానాల కోసం సమయ పరిమితులను నిర్ణయించడం, క్లెయిముల సందర్భంలో విధి విధానాలను నిర్వచించడం మరియు షెడ్యూల్ చేయడం, ఇతర విధులు/బాధ్యతలను అందించడం, వివాద ప్రస్తావనలను పరిష్కరించడం, పాలసీ వ్యవధిలో ఉత్తర ప్రత్యుత్తరాలు/నోటీసుల కమ్యూనికేషన్ కోసం నిర్దిష్ట వ్యక్తులను కేటాయించడం వంటి ఇతర అంశాలతో సహా, అయితే వాటికే పరిమితం కాకుండా, నష్టాలను కవర్ చేసే తీరు మరియు ఇతర సంబంధిత అవసరాల కోసం ఒక అవగాహనకు రావడానికి గాను అన్ని పక్షాలు ఈ ఒప్పందమును కుదుర్చుకోవడానికి అంగీకరించాయి.

 1 పాలసీ నంబర్ 1901826169/0239780346

2 పాలసీ పేరు: ఫారెక్స్ కార్డ్ పాలసీ

3 బీమా చేయబడిన వ్యక్తి పేరు: ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

5 చిరునామా: ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ , ది స్క్వేర్, సి-61, జి బ్లాక్, బాంద్రా కుర్లా

నష్టాల గురించి సమాచారం తెలియజేయడం: ప్రతి నష్టమూ జరిగిన ఉదంతం గురించి లేదా అది ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ దృష్టికి వచ్చినప్పుడు సహేతుకమైన సమయం లోపున విల్లిస్ టవర్ వాట్సన్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకర్ ప్రైవేట్ లిమిటెడ్/టాటా ఏఐజి కి తెలియజేయాల్సి ఉంటుంది.

క్లెయిమును డబ్ల్యుటిడబ్ల్యు కి రిపోర్టు చేసేటప్పుడు ఈ క్రింది వివరాలు అవసరం అవుతాయి:

1. ఫారెక్స్ కార్డు నంబరు

2. కార్డుదారు పేరు

3. క్లెయిం మొత్తము రు.లలో

4. కోల్పోయిన తేదీ/సంఘటన జరిగిన తేదీ

5. క్లెయిము యొక్క స్వభావము

6. నష్టం జరిగిన స్థలం

క్లెయిమ్ రిపోర్టింగ్ మరియు డాక్యుమెంట్ల సమర్పణ టైమ్‌లైన్:

మోసపూరిత లావాదేవీలు జరిగిన తేదీ నుండి 24 గంటల లోపున బ్రోకర్/బీమా సంస్థకు క్లెయిము గురించి తెలియజేయాల్సి ఉంటుంది.

కార్డుదారుచే బ్యాంకుకు సమాచారం ఇవ్వబడిన తేదీ నుండి 30 రోజుల లోపున క్లెయిమ్ డాక్యుమెంట్లను బ్రోకర్/బీమా కంపెనీకి

పంపించాల్సి ఉంటుంది.

క్లెయిము డాక్యుమెంట్‌ల జాబితా:

మోసానికి సంబంధించి ఛార్జీ:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ ఇటీవలి అకౌంట్ స్టేట్‌మెంట్ (కోల్పోయిన నెలకు గాను).

✓ పాస్‌పోర్ట్ కాపీ, అనగా ఇండియా నుండి బయలుదేరే వివరాలను కలిగి ఉన్న అన్ని పేజీలు, తిరిగి రావడానికి ఇమ్మిగ్రేషన్ స్టాంప్

పాస్‌పోర్ట్ యొక్క మొదటి మరియు చివరి పేజీతో పాటు ఇండియా ఇమ్మిగ్రేషన్.

✓ బ్యాంకుచే సంఘటన రిపోర్టు.

✓ కస్టమరుచే బ్యాంకుకు ఇవ్వబడిన వివాదపు లేఖ.

✓ పోలీసు ఫిర్యాదు/డైరీ ఎంట్రీ/ఆన్‌లైన్ ఫిర్యాదు/ఎఫ్ఐఆర్.

ఎటిఎం మోసము మరియు దొంగతనము:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ ఇటీవలి అకౌంట్ స్టేట్‌మెంట్ (కోల్పోయిన నెలకు గాను).

✓ పాస్‌పోర్ట్ కాపీ, అనగా ఇండియా నుండి బయలుదేరే వివరాలను కలిగి ఉన్న అన్ని పేజీలు, తిరిగి రావడానికి ఇమ్మిగ్రేషన్ స్టాంప్

పాస్‌పోర్ట్ యొక్క మొదటి మరియు చివరి పేజీతో పాటు ఇండియా ఇమ్మిగ్రేషన్.

✓ బ్యాంకుచే సంఘటన రిపోర్టు.

✓ కస్టమరుచే బ్యాంకుకు ఇవ్వబడిన వివాదపు లేఖ.

✓ పోలీసు ఫిర్యాదు/డైరీ ఎంట్రీ/ఆన్‌లైన్ ఫిర్యాదు/ఎఫ్ఐఆర్.

కొనుగోలు రక్షణ:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ ఇటీవలి అకౌంట్ స్టేట్‌మెంట్ (కోల్పోయిన నెలకు గాను)

✓ పాస్‌పోర్ట్ కాపీ, అనగా ఇండియా నుండి బయలుదేరే వివరాలను కవర్ చేసే అన్ని పేజీలు మరియు తిరిగి రావడానికి ఇమ్మిగ్రేషన్ స్టాంప్

పాస్‌పోర్ట్ యొక్క మొదటి మరియు చివరి పేజీతో పాటు ఇండియా ఇమ్మిగ్రేషన్.

✓ బ్యాంకుచే సంఘటన రిపోర్టు.

✓ కస్టమరుచే బ్యాంకుకు ఇవ్వబడిన వివాదపు లేఖ.

✓ బ్యాంకుచే మునుపటి మరియు ప్రస్తుత చిరునామా వివరాలు.

✓ పోలీసు ఫిర్యాదు/డైరీ ఎంట్రీ/ఆన్‌లైన్ ఫిర్యాదు/ఎఫ్ఐఆర్.

✓ నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక నిత్యావసర వస్తువుల కొనుగోలుకు అయిన ఖర్చులకు సంబంధించిన ఇన్వాయిస్‌లు:

ఒరిజినల్ (పాలసీ షరతులు మరియు నిబంధనల ప్రకారం ఒకవేళ వర్తిస్తే).

✓ కొనుగోలు బిల్లు యొక్క ఋజువు: ఒరిజినల్.

✓ కొనుగోలు చేసిన వస్తువుల వివరాలతో కూడిన ఖర్చుల ఒరిజినల్ ఇన్వాయిస్ మరియు కొనుగోలును ప్రతిబింబించే

కార్డు స్టేట్‌మెంట్.

చెక్డ్-ఇన్ బ్యాగేజ్ యొక్క ఆలస్యం:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ పిఐఆర్ రిపోర్టు - ఒరిజినల్

✓ చెక్-ఇన్ బ్యాగేజీ డెలివరీ కాకపోవడం/డెలివరీ కొరత కోసం చెల్లించబడిన నష్టపరిహారం కోసం కామన్

క్యారియర్ వోచర్.

✓ చెక్-ఇన్ బ్యాగేజీ డెలివరీ కాకపోవడం / తక్కువ డెలివరీ చేయడానికి సంబంధించి కామన్ క్యారియర్‌తో మార్పిడి

చేసుకున్న ఉత్తర ప్రత్యుత్తరాల కాపీలు, ఏవైనా ఉంటే.

✓ ఛార్జీ మరియు చెల్లింపు వివరాలను సూచించే ఒరిజినల్ ప్రయాణ టిక్కెట్లు.

✓ విదేశాలలో ప్రవేశ స్టాంపు మరియు ఇండియా నుండి నిష్క్రమణ స్టాంపుతో పాస్‌పోర్ట్ మరియు వీసా కాపీ.

✓ బీమా చేయబడిన వ్యక్తి / క్లెయిముదారు భారతీయ బ్యాంక్ ఖాతా వివరాలను తెలిపే నెఫ్ట్ ఫారము మరియు క్యాన్సిల్ చేయబడిన చెక్కు.

రోజువారీ భత్యం ఇవ్వకపోవడం:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ విదేశాలలో ప్రవేశ స్టాంపు మరియు ఇండియా నుండి నిష్క్రమణ స్టాంపుతో పాస్‌పోర్ట్ మరియు వీసా కాపీ.

✓ ఛార్జీ మరియు చెల్లింపు వివరాలను సూచించే ఒరిజినల్ ప్రయాణ టిక్కెట్లు.

✓ బీమా చేయబడిన వ్యక్తి / క్లెయిముదారు భారతీయ బ్యాంక్ ఖాతా వివరాలను తెలిపే నెఫ్ట్ ఫారము మరియు క్యాన్సిల్ చేయబడిన చెక్కు.

చెక్డ్-ఇన్ బ్యాగేజ్ పోగొట్టుకుపోవడం:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ పిఐఆర్ రిపోర్టు - ఒరిజినల్

✓ చెక్-ఇన్ బ్యాగేజీ డెలివరీ కాకపోవడం/డెలివరీ కొరత కోసం చెల్లించబడిన నష్టపరిహారం కోసం కామన్

క్యారియర్ వోచర్.

✓ చెక్-ఇన్ బ్యాగేజీ డెలివరీ కాకపోవడం / తక్కువ డెలివరీ చేయడానికి సంబంధించి కామన్ క్యారియర్‌తో మార్పిడి

చేసుకున్న ఉత్తర ప్రత్యుత్తరాల కాపీలు, ఏవైనా ఉంటే.

✓ ఛార్జీ మరియు చెల్లింపు వివరాలను సూచించే ఒరిజినల్ ప్రయాణ టిక్కెట్లు.

✓ విదేశాలలో ప్రవేశ స్టాంపు మరియు ఇండియా నుండి నిష్క్రమణ స్టాంపుతో పాస్‌పోర్ట్ మరియు వీసా కాపీ.

✓ బీమా చేయబడిన వ్యక్తి / క్లెయిముదారు యొక్క భారతీయ బ్యాంక్ ఖాతా వివరాలను తెలిపే నెఫ్ట్ ఫారము మరియు క్యాన్సిల్ చేయబడిన చెక్కు

కనెక్టింగ్ విమానం తప్పిపోవడం:

✓ క్లెయిముదారు స్వయంగా నింపి సంతకం చేసిన క్లెయిమ్ ఫారము.

✓ ఆలస్యమైన విమానం గురించి ఫ్లైట్ ఆపరేటర్ నుండి ఆలస్యానికి గల కారణాలతో పాటు, ఆలస్యమైన విమాన రాకపోకల

అంచనా సమయం మరియు ఆలస్యమైన విమాశ్రయానికి వాస్తవంగా చేరుకునే సమయం యొక్క నిర్ధారణ.

✓ ప్రస్తుతం నడుస్తున్న విమానానికి (తప్పిపోయిన విమానం) ఉపయోగించని టికెట్, దాని రద్దుకు

కామన్ క్యారియర్ యొక్క ఆమోదం.

✓ తప్పిపోయిన విమానం కవర్ చేసిన ట్రిప్ భాగానికి సంబంధించిన ఛార్జీని పూర్తిగా లేదా పాక్షికంగా జప్తు మొత్తంతో

కలిపి జప్తు చేసినట్లు తప్పిపోయిన విమానం యొక్క ఫ్లైట్ ఆపరేటర్ నుండి సర్టిఫికెట్.

✓ తప్పిపోయిన విమానం కవర్ చేయబడిన ట్రిప్ భాగానికి ప్రత్యామ్నాయ విమానం (ఒకవేళ ట్రిప్ కొనసాగితే) కోసం ఛార్జీగా

చెల్లించిన మొత్తాన్ని సూచిస్తూ కొత్తగా పొందిన ఒరిజినల్ గా ఉపయోగించిన టికెట్.

✓ బీమా చేయబడిన వ్యక్తి / క్లెయిముదారు యొక్క భారతీయ బ్యాంక్ ఖాతా వివరాలను తెలిపే నెఫ్ట్ ఫారము మరియు క్యాన్సిల్ చేయబడిన చెక్కు.

ప్రమాదపూర్వక మరణము (24 గంటలు):

✓ నామినీచే స్వయంగా నింపబడి మరియు సంతకం చేయబడిన క్లెయిము ఫారము.

✓ సంబంధిత విమానయాన సంస్థల నుండి నిర్ధారణను తెలియజేసే రసీదు

✓ విమాన టికెట్ యొక్క కాపీ

✓ బోర్డింగ్ పాస్, ఏదైనా ఉంటే

కార్డును తిరిగి లోడ్ చేయడం

1. కార్డుపై లోడ్ చేయబడిన ఫారెక్స్ నిధులు అయిపోయిన మీదట, కార్డుదారు బ్యాంక్ బ్రాంచ్ నుండి లేదా స్వీయ-రక్షణ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ ఫారమును డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్టర్డ్ మెయిల్ ఐడి ద్వారా అభ్యర్థనను ఉంచడం మూలంగా ఫారెక్స్ నిధులను కార్డుకు రీలోడ్ చేసుకోవచ్చు. సమయానుగుణంగా బ్యాంకు ఎప్పటికప్పుడు పేర్కొన్న విధంగా సూచించిన ఛార్జీల చెల్లింపుకు మరియు షరతులు మరియు నిబంధనలు, వర్తించే చట్టాలు, నియమాలు మరియు కాలానుగుణంగా అమలులో ఉన్న నిబంధనలన్నింటికీ సమ్మతి వహించాల్సి ఉంటుంది.

   I. కార్డుదారు కార్డును రీలోడ్ చేసుకోవాలనుకుంటే, బ్యాంకుకు ఈ క్రింది హక్కులు ఉంటాయి:
      a. కార్డుపై రీలోడ్ చేయగలిగినటువంటి ఫారెక్స్ నిధుల పరిమితి మొత్తాన్ని నిర్ధారించడం;
      b. ఫారెక్స్ నిధులను కార్డుపై ఎన్నిసార్లు రీలోడ్ చేయవచ్చునో ఆ పరిమితిని నిర్ధారించడం;
      c. దాని స్వంత విచక్షణ మేరకు, రీలోడ్ లావాదేవీని తిరస్కరించడం.

కార్డును రీలోడ్ చేసే ఉద్దేశ్యానికి గాను, కార్డుదారు బ్యాంకుచే సూచించబడిన విధంగా ఒక ఫారమును పూరించి సమర్పించాల్సి ఉంటుంది మరియు బ్యాంకుకు అవసరమైన విధంగా కార్డుదారు/కార్డుకు సంబంధించిన నిర్దిష్ట సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. కార్డు మొదటగా జారీ చేయబడినట్టి అదే/వేరే కరెన్సీలో ఫారెక్స్ నిధులు రీలోడ్ చేయబడతాయి. కాలానుగుణంగా ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలచే పేర్కొనబడిన పరిమితులకు కచ్చితమైన తీరును అనుసరించి రీలోడ్ యొక్క మొత్తము ఉంటుంది.

గరిష్టంగా ఖర్చు చేయు పరిమితి

వ్యక్తిగత కార్డుదారులకు జారీ చేయబడే ఏదైనా కార్డు, బ్యాంకుచే ఎప్పటికప్పుడు పేర్కొనబడే గరిష్ఠ వ్యయ పరిమితికి లోబడి ఉంటుంది, ఇది భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు మరియు కాలానుగుణంగా అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలకు లోబడి ఉంటుంది.

వర్తించు చట్టాలు, నియమాలు మరియు నిబంధనలతో సమ్మతి వహింపు

1. కార్డుదారుచే కార్డు ఉపయోగించబడటం మరియు/లేదా స్వాధీనపరచుకోబడటం అనేది వర్తించే చట్టాలు (భారతదేశ మారక నియంత్రణ/విదేశీ మారక నిర్వహణ చట్టంతో సహా), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా కాలానుగుణంగా అమలులో ఉన్న ఏదైనా చట్టం క్రింద ఇతర సముచిత ప్రాధికార సంస్థచే జారీ చేయబడిన నియమాలు, నిబంధనలు మరియు నిర్దేశాలకు అనుగుణంగా ఉండాలి.
2. అదనంగా, కార్డును ఉపయోగించే దేశంలో కాలానుగుణంగా ఎప్పటికప్పుడు వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనల ప్రకారం కార్డు వినియోగం అటువంటి నిర్బంధాలు/ పరిమితులకు లోబడి ఉంటుంది.
3. ఏదైనా ఉల్లంఘన జరిగితే కార్డుదారు సంబంధిత అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా బాధ్యత వహిస్తారు

   i. కార్డుదారు కార్డు పైన పిన్‌ను వ్రాయకూడదు లేదా ఇతరత్రా సూచించకూడదు.
   ii. కార్డుదారు సాధారణంగా కార్డుతో తీసుకెళ్లే లేదా నిల్వ చేసే ఏ వస్తువుపైనా ఏదైనా సులభంగా గుర్తించదగిన రూపంలో పిన్ రికార్డును ఉంచకూడదు, దీనివల్ల కార్డుతో పాటు అదే సమయంలో అది కూడా పోగొట్టుకుపోవడానికి లేదా దొంగిలించబడటానికి దారితీయవచ్చు.
   iii. కార్డుదారు పిన్‌ను కార్డుతో పాటుగా తీసుకువెళ్లకూడదు లేదా అది దాచిపెట్టబడినప్పటికీ సైతమూ మరెక్కడా రికార్డ్ చేయకూడదు.

పైన చెప్పబడిన సిఫార్సులు అవే సమగ్రమైనవని చెప్పడానికి ఉద్దేశించినవి కావు. కార్డుదారు అటువంటి ముందుజాగ్రత్తలు (లేదా ఇతర చర్యలు) పాటించినప్పటికీ/అనుసరించినప్పటికీ సైతమూ ఏదైనా నష్టం జరిగిన పక్షములో, అటువంటి నష్టానికి కేవలం కార్డుదారు మాత్రమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను కార్డుదారు మాత్రమే సంపూర్ణంగా బాధ్యత వహిస్తారు. వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలను కార్డుదారు పాటించకపోవడం వల్ల ఉత్పన్నమయ్యే లేదా అందుకు సంబంధించి జరిగే ఏదైనా ప్రత్యక్ష, పరోక్ష లేదా పర్యవసాన నష్టం లేదా డ్యామేజీకి బ్యాంక్ ఎటువంటి బాధ్యత వహించబోదు. వర్తించే చట్టాలతో సమ్మతి వహించకపోవడం మరియు/లేదా ఇతరత్రా కారణాల రీత్యా కార్డు రద్దు చేయబడటం (లేదా దాని వాడకం నిలిపివేయబడటం) జరిగిన పక్షములో, కార్డును

ఉపయోగించడం/ ఉపయోగించడానికి ప్రయత్నించడం వల్ల కార్డు ఆదరించబడకపోవడం లేదా మరేదైనా జరగడం పట్ల బ్యాంకు బాధ్యత వహించదు.

పోగొట్టుకుపోయిన లేదా దొంగిలించబడిన కార్డు లేదా పిన్

1. కార్డుదారు కార్డు లేదా పిన్ దుర్వినియోగం చేయబడిందని, పోగొట్టుకుపోయిందని లేదా దొంగిలించబడిందని నమ్మితే లేదా పిన్ దుర్వినియోగం చేయబడవచ్చని కార్డుదారు నమ్మేలా పిన్ వేరే వ్యక్తికి తెలిసి ఉంటే, కార్డుదారు సెల్ఫ్ కేర్ పోర్టల్ లోనికి లాగిన్ కావడం ద్వారా కార్డును వెంటనే లాక్ చేయాల్సి ఉంటుంది >> యాక్టివేట్/ వ్యూ కార్డ్‌పై క్లిక్ చేయండి>> దొంగిలించబడిన కార్డును ఎంచుకోండి మరియు లాక్ పై క్లిక్ చేయండి
2. ప్రత్యామ్నాయంగా, కార్డుదారు కార్డు హాట్ లిస్ట్ చేయబడటానికి గాను బ్యాంక్ కస్టమర్ కేర్ పై బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది. పైన చెప్పబడిన సిఫార్సులకు అనుగుణంగా కార్డుదారు తీసుకున్న ఏవైనా చర్యలు లేదా పిన్ రాజీపడకుండా కాపాడుకోవడానికి తీసుకున్న ఏవైనా ఇతర చర్యలకు సంబంధించి కూడా బ్యాంకుకు తెలియజేయవలసిన ఈ కర్తవ్య బాధ్యత వర్తిస్తుంది.
3. కార్డుదారు నుండి సమాచారం అందిన మీదట, బ్యాంకు కస్టమర్ కేర్, కార్డును ఉపయోగించడం ద్వారా కోరబడే తదుపరి లావాదేవీల నిర్వహణను నిరోధించడానికి ప్రయత్నిస్తుంది మరియు పోగొట్టుకున్న, దొంగిలించబడిన లేదా దెబ్బతిన్న కార్డు(లు)ను తదుపరి ఉపయోగించకుండా నిరోధించడానికి ప్రయత్నిస్తుంది. కార్డు మరియు పిన్ బ్లాక్ చేయబడిన తర్వాత, కార్డుదారు ఆ తర్వాత వాటిని కనుగొన్నప్పటికీ సైతమూ, కార్డుదారు కార్డును మళ్ళీ ఉపయోగించజాలరు.

కార్డుదారు యొక్క పరిహారబాధ్యతలు

కార్డును ఉపయోగించిన ఫలితంగా కలిగే అన్ని నష్టాలకూ కార్డుదారు మాత్రమే బాధ్యత వహించాల్సి ఉంటుంది, వాటిలో ఈ క్రిందివి కూడా ఉంటాయి:

1. కార్డు మరియు/లేదా పిన్ వాడకం ద్వారా ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన అనధికారిక లావాదేవీలు ప్రభావితమైన పరిస్థితులు, లేదా
2. కార్డు మరియు/లేదా పిన్ యొక్క ఉద్దేశ్యపూర్వక దుర్వినియోగం, నష్టం మరియు/లేదా దురుపయోగం జరిగిన సందర్భంలో అటువంటి నష్టబాధ్యత ఈ క్రింది పరిస్థితుల వరకూ కొనసాగుతుంది:

   (i) కార్డు మరియు/లేదా పిన్ ఉపయోగించడం ద్వారా జరిగిన అట్టి అనధికారిక లావాదేవీల గురించి బ్యాంకుకు నోటిఫికేషన్ ఇవ్వబడినప్పుడు, మరియు

   (ii) కార్డు మరియు/లేదా పిన్ యొక్క తదుపరి వాడకాన్ని బ్యాంకు విజయవంతంగా బ్లాక్ చేసిన సందర్భం.

బ్యాంక్ యొక్క నష్టబాధ్యత పట్ల మినహాయింపు

1. కార్డు మరియు/లేదా పిన్ ఉపయోగించడం ద్వారా జరిగిన అనధికారిక లావాదేవీలకు లేదా కార్డు మరియు/లేదా పిన్ ఇతరత్రా విధంగా దుర్వినియోగం కావడం, పోగొట్టుకోవడం లేదా దొంగిలించబడటం వంటి వాటికి బ్యాంక్ ఎటువంటి నష్టబాధ్యతనూ భరించబోదు.
2. ఈ క్రింది వాటి వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉత్పన్నమయ్యే అన్ని చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, ప్రొసీడింగ్‌లు, నష్టాలు, డ్యామేజీలు, వ్యక్తిగత యాలు (వాస్తవంగా లేదా గ్రహించిన ప్రతిష్ట నష్టం, పరువు నష్టం లేదా అలాంటివి), వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులకు సంబంధించి బ్యాంక్ కార్డుదారుకు ఎటువంటి పరిస్థితుల్లోనూ నష్టబాధ్యత వహించబోదు:

   I. కార్డు మరియు / లేదా పిన్ యొక్క ఏదైనా వాడకము;

   II. ఏ వ్యక్తి అయినా లేదా ఏ మర్చంట్ వ్యవస్థాపన అయినా కార్డును ఆదరించడానికి లేదా స్వీకరించడానికి నిరాకరించడం,

   III. ఏవైనా ఎటిఎంలు/పిఓఎస్ టెర్మినల్స్ పనితీరు బాగా లేకపోవడం లేదా పనిచేయకపోవడం, మరియు అటువంటి టెర్మినల్ కార్డును మరియు/లేదా పిన్ ని స్వీకరించకుండా ఉండడానికి దారితీయడం లేదా మరేదైనా;

   IV. కార్డుదారుతో సహా ఎవరైనా కార్డును దుర్వినియోగం చేయడం లేదా మోసపూరితంగా ఉపయోగించడం;

   V. కార్డును తిరిగి ఇవ్వమని/కార్డును రద్దు చేయమని కోరుతూ ఎవరైనా వ్యక్తిచే చేయబడిన ఏదైనా స్టేట్‌మెంట్ లేదా అందుకు సంబంధించి ఎవరైనా వ్యక్తితో కలిసి చేయబడిన ఏదైనా చర్య;

   VI. బ్యాంక్ ఆవరణము వద్ద బ్యాంక్ యొక్క హోదా పొందిన ఉద్యోగులు కాకుండా మరెవరైనా వ్యక్తికి కార్డుదారు కార్డును అప్పగించుట;

   VII. కార్డు పైన పేర్కొనబడిన గడువు తేదీ ముగిసే ముందుగా కార్డును తిరిగి అప్పగించాల్సిందిగా కోరడానికి మరియు సమీకరించుకోవడానికి, అట్టి డిమాండ్ మరియు తిరిగి అప్పగింత బ్యాంక్ లేదా మరెవరైనా వ్యక్తి లేదా ఎటిఎంలు/ పిఓఎస్ టెర్మినల్స్ చే చేయబడినా మరియు/లేదా సమీకరించుకోబడినా ఆ హక్కును బ్యాంక్ ఉపయోగించుకొనుట;

   VIII. ఏదైనా కార్డును రద్దు చేయడానికి బ్యాంక్ తన హక్కును చెలాయించుట;

   IX. కార్డును తిరిగి స్వాధీనం చేసుకోవడం/దానిని రద్దు చేయడం మరియు/లేదా దానిని తిరిగి ఇవ్వమని కోరడం;

   X. బ్యాంక్ కు వెల్లడించబడిన ఏవైనా వివరాలలో ఏదైనా తప్పు ప్రకటన, తప్పుగా సూచించడం, లోపం లేదా వదిలివేయడం.

XI. విదేశీ మారక ద్రవ్యపు అర్హతా హక్కులను మించిపోయిన కారణంగా అట్టి కార్డు మరియు/లేదా పిన్ ప్రాసెసింగ్ తిరస్కరించబడటం,

XII. కార్డుదారు నుండి ఫారెక్స్ నిధుల కంటే ఎక్కువగా అందుకున్న నిల్వ బకాయిలు/నిధుల పరిష్కరణ కోసం బ్యాంక్ లేదా బ్యాంక్ తరపున పనిచేసే ఎవరైనా డిమాండ్ లేదా క్లెయిము చేసిన సందర్భంలో;

XIII. కార్డు వాడకాన్ని రద్దు చేయడం, నిలిపివేయడం, నిరోధించడం లేదా తిరస్కరించడం మరియు/లేదా ఫారెక్స్ నిధులకు ప్రాప్యతను తిరస్కరించడం, ఇతర విషయాలతోపాటుగా, ఎవరైనా బ్యాలెన్స్ ఫారెక్స్ నిధులను స్వీకరించడానికి/కార్డును ఉపయోగించడానికి మరియు/లేదా వర్తించే చట్టం, నియమాలు మరియు నిబంధనలు లేదా ఏదైనా తగిన అధికార యంత్రాంగం యొక్క నిర్దేశం ద్వారా అవసరమైన ఏవైనా ఇతర చర్యలు తీసుకోవడానికి సరైన అర్హత కలిగి ఉన్నారో లేదో నిర్ణయించాల్సిన అవసరం వచ్చినప్పుడు.

లోడ్ చేయబడవలసి ఉన్న ఫారెక్స్ నిధుల కంటే ఎక్కువ నిధుల స్వీకారము

ఒకవేళ కార్డుదారు గనక ఫారెక్స్ నిధుల కంటే ఎక్కువ నిధులను అందుకున్నట్లయితే, బ్యాంకు పేర్కొనే షరతులు మరియు నిబంధనలపై ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకుకు తక్షణమే తిరిగి చెల్లించడానికి కార్డుదారు అంగీకరిస్తున్నారు.

ఏదైనా కారణం వల్ల గానీ దేనిచేతనైన గానీ (ఎటిఎం, పిఓఎస్ లేదా ఇతర పరికరాలు లేదా బ్యాంక్ వ్యవస్థ పనిచేయకపోవడం వంటి కారణాల వల్ల) కార్డుదారుచే అభ్యర్థించబడిన ఫారెక్స్ నిధుల కంటే ఎక్కువ నిధులను అందుకున్నారని బ్యాంకు నమ్మడానికి ఆధారాలు ఉన్నప్పుడు బ్యాంకు ఆ విషయాన్ని కార్డుదారుకు తెలియజేస్తుంది మరియు బ్యాంకుచే పేర్కొనబడిన షరతులు మరియు నిబంధనల ప్రకారం ఫారెక్స్ నిధుల నుండి కార్డుదారు అందుకున్న అదనపు నిధులను తీసివేసుకుంటుంది.

కార్డుదారు తనతో లేదా తన గ్రూప్ కంపెనీలలో దేనితోనైనా నిర్వహించే ఏదైనా ఖాతా నుండి అటువంటి అదనపు నిధులను తిరిగి పొందే హక్కు బ్యాంకుకు ఉంది, అది ఉమ్మడి ఖాతా అయినా లేదా ఏకైక ఖాతా అయినా లేదా ఇతరత్రా అయినా, మరియు/లేదా బ్యాంకుచే పేర్కొనబడిన షరతులు మరియు నిబంధనల ప్రకారం, నోటిఫికేషన్ తర్వాత అటువంటి అదనపు నిధులను వెంటనే చెల్లించమని కార్డుదారును కోరే హక్కు బ్యాంకుకు ఉంది. కార్డుదారు నుండి ఫారెక్స్ నిధుల కంటే ఎక్కువగా అందుకోబడిన బకాయిలు/నిధుల పరిష్కరణ కోసం బ్యాంక్ లేదా బ్యాంక్ తరపున పనిచేసే ఎవరైనా డిమాండ్ లేదా క్లెయిము చేసిన సందర్భంలో, కార్డుదారు కార్డుపై ఉన్న మొత్తం మొత్తమును మరియు/లేదా ఫారెక్స్ నిధుల కంటే ఎక్కువగా అందుకున్న నిధులను బేషరతుగా

బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ షరతులు మరియు నిబంధనలలోనిది ఏదీ కూడా చట్టప్రకారం లేదా బ్యాంకు మరియు కార్డుదారు మధ్య జీవనాధారంగా కుదుర్చుకోబడిన సమయం నుండీ మరేదేని ఒప్పందానికి అనుగుణంగా డబ్బు సమకూర్పు, బదిలీ మరియు వర్తింపు యొక్క బ్యాంకు హక్కును ప్రభావితం చేయదు.

వివాదములు

ఛార్జ్ స్లిప్‌లు లేదా ఇతర చెల్లింపు అభ్యర్థనల కొరకు కార్డు మరియు/లేదా పిన్‌ను ఉపయోగించడం ద్వారా అనధికారిక లావాదేవీలు జరిగాయని, సొమ్ము పోగొట్టుకున్నారని లేదా దొంగిలించబడ్డాయని మరియు బ్యాంక్ అట్టి కార్డు మరియు/ లేదా పిన్‌ను విజయవంతంగా బ్లాక్ చేసినట్లుగా బ్యాంకుకు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాతి తేదీలో సంతకం చేయబడిన ఛార్జ్ స్లిప్‌లు లేదా ఇతర చెల్లింపు అభ్యర్థనలు తప్ప కార్డుదారుచే సంతకం చేయబడి, మర్చంట్ వ్యవస్థాపన నుండి చెల్లింపు కోసం స్వీకరించబడిన ఏదైనా ఛార్జ్ స్లిప్ లేదా ఇతర చెల్లింపు అభ్యర్థన, అటువంటి ఛార్జ్ స్లిప్ లేదా ఇతర అభ్యర్థనపై రికార్డు చేయబడిన మొత్తము కార్డును ఉపయోగించడం ద్వారా కార్డుదారు సరిగ్గా ఖర్చు చేశారని నిశ్చయాత్మక ఋజువుగా ఉంటుంది.

కార్డుదారు గనక తన స్టేట్‌మెంట్‌లో సూచించిన ఛార్జీ/మొత్తంతో విభేదించాలని ఎంచుకుంటే, లావాదేవీ జరిగిన తేదీ నుండి 30 (ముప్పై) రోజుల లోపున ఆ విషయాన్ని బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది, లేకుంటే అన్ని ఛార్జీలు/మొత్తం మరియు స్టేట్‌మెంట్ పూర్తిగా క్రమబద్ధంగా ఉన్నాయని మరియు కార్డుదారుకు ఆమోదయోగ్యమైనవని అర్థం చేసుకోబడుతుంది. మరేదైనా సందర్భంలో, ఏదైనా మొత్తము ఫారెక్స్ నిధులకు తప్పుగా డెబిట్ చేయబడిందని కార్డుదారు గనక విశ్వసిస్తే, ఆ తదుపరి దర్యాప్తు పూర్తయిన తర్వాత, ఛార్జీ కార్డుదారు యొక్క ఫారెక్స్ నిధులకు సరిగ్గా డెబిట్ చేయబడిందని బ్యాంక్ సంతృప్తి చెందితే కార్డుదారు వెంటనే దానిని బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది. తదుపరి ఇవ్వబడే స్టేట్‌మెంట్‌లో బ్యాంక్ ఏదైనా రుసుము లేదా ఇతర మొత్తముతో పాటు ఛార్జీని పునరుద్ధరిస్తుంది.

వస్తువులు మరియు సేవల నాణ్యత, మొదలైనవాటికి సంబంధించి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నుండి ఎటువంటి విజ్ఞప్తి, వారంటీ లేకపోవడం, మొదలైనవి.

కార్డుదారుకు (లేదా కార్డుదారు లేదా అతని క్రింద క్లెయిము చేసే వ్యక్తికి) లేదా మర్చంట్ వ్యవస్థాపన/లు సహా ఏ వ్యక్తి వద్దనైనా కార్డును ఉపయోగించడం ద్వారా కొనుగోలు చేయబడిన/ కొనుగోలు చేయడానికి ప్రతిపాదించబడిన/ నియమించుకున్న ప్రతిపాదిత వస్తువుల నాణ్యత గురించి మరియు/లేదా తీసుకోవాలని

IDFC FIRST Bank
ALWAYS YOU FIRST

ప్రతిపాదించబడిన సేవల నాణ్యత గురించి లేదా వస్తువులు/సేవల డెలివరీలో ఏదైనా ఆలస్యం, వస్తువులు/ సేవలను పంపిణీ చేయకపోవడం లేదా మర్చంట్ వ్యవస్థాపన/ లు సహా ఏ వ్యక్తి వద్దనైనా కార్డును ఉపయోగించడం ద్వారా లోపభూయిష్టమైన/నాణ్యత లేని వస్తువులు/సేవల స్వీకారం గురించి బ్యాంకు ఎటువంటి ప్రాతినిధ్యం మరియు/లేదా వారంటీ ఇవ్వదు లేదా కార్డుదారుకు (లేదా కార్డుదారుడు లేదా అతని క్రింద క్లెయిము చేసే వ్యక్తికి) హామీ ఇవ్వబోదు.

కార్డును ఉపయోగించి కొనుగోలు చేసిన/ అద్దెకు తీసుకున్న/ కొనడానికి ప్రతిపాదించిన/ అద్దెకు తీసుకున్న లేదా ఇతరత్రా మరియు/లేదా కార్డును ఉపయోగించడం ద్వారా పొందాలని ప్రతిపాదించిన సేవల నాణ్యతకు సంబంధించిన వివాదాలు లేదా క్లెయిములను మర్చంట్ వ్యవస్థాపన/లు లేదా వ్యక్తితో సహా లేదా వస్తువులు/సేవల డెలివరీలో ఏదైనా ఆలస్యం, వస్తువులు/సేవలను పంపిణీ చేయకపోవడం లేదా మర్చంట్ వ్యవస్థాపన/లు సహా ఎవరైనా వ్యక్తితో/కార్డు ఉపయోగించడం ద్వారా లోపభూయిష్టమైన/నాణ్యత లేని వస్తువులు/సేవల స్వీకారానికి సంబంధించిన వివాదాలు లేదా క్లెయిములను కార్డుదారు (లేదా కార్డుదారు లేదా అతని క్రింద క్లెయిము చేసే ఎవరైనా) బ్యాంకును సంప్రదించకుండా అట్టి వ్యక్తి/ మర్చంట్ వ్యవస్థాపనలతో పరస్పరం పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.

అత్యవసర వైద్య మరియు ఫారెక్స్ సహాయత మరియు ఇతర సేవలకు సంబంధించి బ్యాంక్ యొక్క అస్వీకార ప్రకటన.

అందించిన సేవలకు లేదా అటువంటి అత్యవసర వైద్య మరియు ఫారెక్స్ సహాయత మరియు కార్డుతో సమన్వయం చేస్తున్న సేవా ప్రదాతలు సేవలను అందించడంలో ఏదైనా ఆలస్యం, సేవలను అందించకపోవడం లేదా లోపభూయిష్టమైన/నాణ్యత లేని సేవలను స్వీకరించడానికి బ్యాంకు బాధ్యత వహించదు మరియు అంతేకాకుండా, అందించిన సేవ నాణ్యత కారణంగా లేదా సేవలను అందించడంలో ఏదైనా ఆలస్యం, సేవలను అందించకపోవడం లేదా లోపభూయిష్టమైన/నాణ్యత లేని సేవలను స్వీకరించడం వంటి వాటిపై కార్డుదారు చేసే ఏవైనా చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, ప్రొసీడింగ్‌లు, నష్టాలు, డ్యామేజీలు, వ్యక్తిగత గాయం (వాస్తవంగా లేదా గ్రహించిన మర్యాద నష్టం, పరువు నష్టం లేదా అలాంటివి), వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులకు బ్యాంకు బాధ్యత వహించదు.

ఈ అత్యవసర వైద్య మరియు ఫారెక్స్ సహాయత మరియు ఇతర సేవలు ప్రస్తుతం ఇండియా, నేపాల్ మరియు భూటాన్ దేశాలలో అందుబాటులో లేవు. ఈ అత్యవసర వైద్య మరియు ఫారెక్స్ సహాయత మరియు ఇతర సేవలు

బదిలీ చేయబడవు మరియు కార్డుదారుకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ సేవలను అందించే మునుపు గుర్తింపు వెరిఫికేషన్ నిర్వహించే హక్కు సేవా ప్రదాతలకు ఉంటుంది.

వర్తించే చోట, అటువంటి అత్యవసర వైద్య మరియు ఫారెక్స్ సహాయత మరియు ఇతర సేవలకు వర్తించే ఖర్చులు, ఛార్జీలు మరియు రుసుముల గురించి కార్డుదారు అట్టి సేవ/లను పొందే ముందు కార్డుదారుకు తెలియజేయబడుతుంది మరియు ఆ తర్వాత ఫారెక్స్ నిధుల నుండి తీసివేయబడుతుంది. ఏదైనా అత్యవసర వైద్య మరియు ఫారెక్స్ సహాయత మరియు సేవా ప్రదాత చేయవలసియున్న ఇతర సేవలను అందించిన సందర్భములో, అటువంటి సేవలను అందించడం/అటువంటి సేవలకు చెల్లింపు చేయడం అనేది సేవా ప్రదాత మొదట కార్డుదారు నుండి కార్డుదారు కార్డు ద్వారా లేదా కార్డుదారు కుటుంబం నుండి చెల్లింపును తిరిగి పొందాల్సి ఉంటుంది. ఈ సేవలకు కాల్ చేసే కార్డుదారులకు, సేవలకు సంబంధించిన అన్ని తృతీయ పక్ష ఖర్చులకు కార్డుదారు మాత్రమే సంపూర్ణ బాధ్యత వహిస్తారని తగిన విధంగా తెలియజేయబడినట్లుగా సేవా ప్రదాత నిర్ధారించుకోవాలి. ఏదైనా తృతీయ పక్షముచే విధించబడిన/వసూలు చేయబడిన ఏవైనా వ్యయాలు, ఛార్జీలు, రుసుములు మరియు/లేదా ఖర్చులకు బ్యాంక్ లేదా సేవా ప్రదాత బాధ్యత వహించరు, అది సంపూర్ణంగా కార్డుదారు బాధ్యత అయి ఉంటుంది.

కార్డుదారు యొక్క నష్టపరిహార కర్తవ్య బాధ్యత

కార్డుదారుకు కార్డు మరియు సంబంధిత సౌకర్యాలను బ్యాంకు అందించడాన్ని పరిగణనలోకి తీసుకుని, బ్యాంకు ఎప్పుడైనా దాని పర్యవసానంగా లేదా దాని కారణంగా కలిగే, భరించబడే, బాధపడే లేదా భరించే అన్ని చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, ప్రొసీడింగ్‌లు, నష్టాలు, డ్యామేజీలు, వ్యక్తిగత గాయం, వ్యయాలు (చట్టపరమైన ఖర్చులతో సహా), ఛార్జీలు మరియు ఖర్చుల నుండి బ్యాంకుకు నష్టపరిహారం చెల్లించడానికి మరియు వాటి పట్ల బ్యాంకును నష్టపరిహార రహితంగా ఉంచడానికి కార్డుదారు ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

కార్డుదారు కాలానుగుణంగా అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనలను పాటించకపోవడం వల్ల లేదా ఆ పర్యవసానంగా ఉత్పన్నమయ్యే అన్ని బాధ్యతలు, బకాయిలు, నష్టపరిహారాలు, జరిమానా, చర్యలు, క్లెయిములు మరియు వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటికి కూడా బ్యాంకును నష్టపరిహార రహితంగా చేసి తాను నష్టపరిహారం చెల్లించడానికి అంగీకరిస్తున్నారు.

వ్యయాలు, ఛార్జీలు మరియు ఫీజులు

కార్డుదారు ఇందుమూలముగా ఈ క్రింది విధంగా ఒప్పుకొని మరియు తెలియజేస్తున్నారు:

1. కార్డు యొక్క జారీ లేదా వాడకమునకు సంబంధించి వర్తించే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు రుసుములను కార్డుదారు యొక్క ఫారెక్స్ నిధుల నుండి స్వయంచాలకంగా తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం అమలులో ఉన్న వ్యయాలు, ఛార్జీలు మరియు రుసుముల వివరాలు కార్డుదారుకు పంపించబడిన కార్డ్ కిట్‌లో లేదా ఛార్జీల షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా, ఏది వర్తిస్తుందో దాని ప్రకారం అందుబాటులో ఉంటాయి. అటువంటి వ్యయాలు, ఛార్జీలు మరియు రుసుములు బ్యాంకుచే కాలానుగుణంగా మార్పుకు లోబడి ఉంటాయి మరియు తాజాగా వర్తించే ఖర్చులు, ఛార్జీలు మరియు రుసుములను బ్యాంక్ కాల్ సెంటర్‌కు కాల్ చేయడం ద్వారా కనుక్కోవచ్చు. ఛార్జీలలో జరిగిన మార్పులు దీనిపై కూడా ప్రదర్శించబడతాయి ఫారెక్స్ కార్డ్ - బహుళ కరెన్సీ ఆప్షన్లతో ఫారెక్స్ ట్రావెల్ కార్డు కొనండి| ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్.
2. అట్టి వ్యయాలు, ఛార్జీలు మరియు రుసుములలో ఉపసంహరణ రుసుము మరియు కరెన్సీ మార్పిడి రేటు ఉంటాయి మరియు తృతీయ పక్షాలచే కోరబడినట్లుగా తదుపరి/అదనపు వ్యయాలు/రుసుములు లేదా ఇతరత్రా కూడా చేరి ఉండవచ్చు.

3. కాలానుగుణంగా ఎప్పటికప్పుడు బ్యాంక్ ప్రచురించే ఛార్జీల షెడ్యూలుకు లోబడి అట్టి ఉపసంహరణ రుసుము వర్తిస్తుంది మరియు కార్డుదారు ఎటిఎం నుండి చేసే ప్రతి ఉపసంహరణ ఫారెక్స్ నిధుల నుండి తీసివేయబడుతుంది.

4. అదనంగా, షేర్డ్ నెట్‌వర్క్ యజమానులు/ఆపరేటర్లచే అంచనా వేయబడి వర్తింపజేసే వ్యయాలు/ఛార్జీలు/ఫీజులు కూడా వర్తిస్తాయి మరియు షేర్డ్ నెట్‌వర్క్‌లో ఉన్న ఎటిఎం నుండి చేసే ప్రతి ఉపసంహరణ ఫారెక్స్ నిధుల నుండి తీసివేయబడుతుంది.

5. కార్డుదారు గనక కార్డు జారీ చేయబడిన కరెన్సీ కాకుండా వేరే కరెన్సీలో ఫారెక్స్ నిధులను పొందినట్లయితే, మార్పిడి రేటు అదనంగా 3.5% పెరుగుతుంది మరియు వర్తించే జిఎస్‌టి (లేదా బ్యాంకుచే ఎప్పటికప్పుడు పేర్కొనబడే అధిక/ఇతర రేటు) పెరుగుతుంది మరియు ఇది ఫారెక్స్ నిధుల నుండి తీసివేసుకోబడుతుంది. కార్డుదారు యొక్క అనుమతి లేకుండానే బ్యాంక్ అటువంటి రేటును మార్చవచ్చు లేదా సవరించవచ్చు మరియు మార్చబడిన లేదా సవరించబడినది కూడా వర్తింపు లోనికి వస్తుంది మరియు ఫారెక్స్ నిధుల నుండి తీసివేయబడుతుంది. మార్పిడి రేటు యొక్క వివరాలు 'కరెన్సీ మార్పిడి రేట్లు' అనే శీర్షిక గల నిబంధనలో పేర్కొనబడి ఉన్నాయి.

6. అటువంటి వ్యయాలు, ఛార్జీలు మరియు రుసుములను తగ్గించుకోవడానికి ఫారెక్స్ నిధులు సరిపోని పరిస్థితిలో, కార్డుదారు నుండి మరియు/లేదా బ్యాంకు లేదా దాని గ్రూప్ కంపెనీలతో కార్డుదారు నిర్వహించే ఏవైనా ఖాతాల నుండి (ఉమ్మడి ఖాతాలతో సహా) నేరుగా వాటిని తిరిగి పొందే హక్కు బ్యాంకుకు ఉంటుంది మరియు కార్డును ఉపయోగించడం ద్వారా తదుపరి లావాదేవీలను నిరాకరించడానికి/తిరస్కరించడానికి లేదా అడ్డుకోవడానికి కూడా బ్యాంకుకు హక్కు ఉంటుంది.

7. కార్డును ఉపయోగించడం వల్ల చెల్లించాల్సిన సుంకాలు లేదా పన్నులతో సహా ఏదైనా చట్టబద్ధమైన విధింపు యొక్క చెల్లింపు కార్డుదారు బాధ్యత అని మరియు బ్యాంకు నుండి (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) విధించబడినట్లయితే/రికవరీ చేయబడితే/ రికవరీ చేసుకోవాలని కోరితే, అటువంటి చట్టబద్ధమైన విధింపు ఫారెక్స్ నిధుల నుండి తీసివేయబడుతుంది మరియు/లేదా కార్డుదారు నుండి నేరుగా మరియు/లేదా బ్యాంకు లేదా దాని గ్రూప్ కంపెనీలతో కార్డుదారు నిర్వహించే ఏవైనా ఖాతాల నుండి (ఉమ్మడి ఖాతాలతో సహా) తీసివేయబడుతుంది. కరెన్సీ మార్పిడిపై వర్తించే జిఎస్‌టి, మూలం వద్ద వసూలు చేయబడిన పన్ను (టిసిఎస్) మరియు ఇతర పన్నులు లావాదేవీ జరిగిన అదే రోజు మరియు అదే తేదీన మీ ఖాతా నుండి డెబిట్ చేయబడతాయి.

8. కార్డుదారు ఖాతాలో ఒకే పేరు లేదా ఉమ్మడి పేరు(ల)తో ఉన్న డిపాజిట్లపై ప్రస్తుతం లేదా భవిష్యత్తులో ఏవైనా ఇతర తాత్కాలిక హక్కు లేదా ఛార్జీలతో సంబంధం లేకుండా, వాలెట్ ఓవర్‌డ్రా అయినట్లయితే/ నిధులు సరిపోకపోతే లేదా ఖాతాలో సెట్ ఆఫ్/లైయన్ మార్క్ ఉంటే, విదేశాలలో కస్టమర్ పొందిన ఏవైనా సేవల ఫలితంగా ఉత్పన్నమయ్యే అన్ని బకాయిల మేరకు కస్టమరు నుండి రికవరీ చేసుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది.

కరెన్సీ మార్పిడి ధరలు

ఒకవేళ ఫారెక్స్ నిధులు గనక కార్డు జారీ చేయబడిన కరెన్సీకి భిన్నమైన కరెన్సీలో పొందినట్లయితే (లేదా ఆ తరువాత మార్చబడినట్లయితే), ఫారెక్స్ నిధులు ప్రస్తుత తేదీలో అమలులో ఉన్న కరెన్సీ మార్పిడి రేట్ల వద్దనే అటువంటి కొత్త కరెన్సీకి మార్చబడతాయి. ఇందులో కార్డుదారు కార్డు జారీ చేయబడిన కరెన్సీ కాకుండా వేరే కరెన్సీలో ఎటిఎం నుండి ఫారెక్స్ నిధులను పొందిన పరిస్థితి కూడా చేరి ఉంటుంది (లేదా తరువాత ఛార్జ్ చేయబడుతుంది).

కరెన్సీ మార్పిడి రేటు అనగా, అటువంటి లావాదేవీ ప్రక్రియ జరపబడిన సమయంలో అమలులో ఉన్న నెట్‌వర్క్ అంతర్జాతీయ పాలసీ మరియు పద్ధతుల ప్రకారం, కార్డు కరెన్సీ నుండి కొత్త కరెన్సీకి మార్చడానికి ఫారెక్స్ నిధుల నుండి తీసివేయబడే మొత్తం అయి ఉంటుంది.

ప్రస్తుతం, వీసా ఎనేబుల్డ్ కార్డుల కోసం, వీసా అంతర్జాతీయ పాలసీ మరియు పద్ధతులు ఇతర అంశాల ప్రకారం లావాదేవీ ఒకే రోజు ప్రాసెస్ చేయబడినప్పుడు (ఫారెక్స్ నిధుల ఉపసంహరణ ద్వారా లేదా ఇతరత్రా), ఉపయోగించాల్సిన కరెన్సీ మార్పిడి రేటు ఈ విధంగా ఉంటుంది:

I. ప్రాసెసింగ్ జరగడానికి ముందు రోజు అమలులో ఉన్న హోల్‌సేల్ మార్కెట్ రేటు, లేదా
II. ప్రాసెసింగ్ ముందు రోజు అమలులో ఉన్న ప్రభుత్వముచే తప్పనిసరి చేయబడిన రేటు; రెండు సందర్భాల్లోనూ వీసా ఇంటర్నేషనల్ కాలానుగుణంగా ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసిన రుసుము ద్వారా ఇది పెంచబడుతుంది.

ఇందుకు మునుపటి విభాగంలో పేర్కొనబడినట్లుగా, బ్యాంక్ అదనపు కరెన్సీ మార్పిడి రేటు/రుసుములను విధిస్తుంది, అవి ప్రస్తుతం 3.5% మరియు వర్తించే జిఎస్‌టి (మరియు బ్యాంకుచే ఎప్పటికప్పుడు పేర్కొనబడిన విధంగా అధిక/ఇతర రేటు అయి ఉండవచ్చు), మరియు వీటిని ఫారెక్స్ నిధుల నుండి తీసివేసుకోవడం జరుగుతుంది. పై విషయాలను దృష్టిలో ఉంచుకొని వీసా ఇంటర్నేషనల్ చే ఆవశ్యకమైనట్లుగా ఇది కరెన్సీ మార్పిడి రేట్లు/ రుసుములు/ వ్యయాలు/ఛార్జీలు లేదా ఇతరత్రా వాటికి స్వతంత్రంగా ఉంటుంది.

వెల్లడింపులు

I. కార్డుదారు తన కార్డు సదుపాయాల వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని అట్టి సదుపాయాలను అందించే బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల మధ్య మార్పిడి చేసుకోబడుతుందని అంగీకరిస్తున్నారు.
II. కార్డు కోసం దరఖాస్తు యొక్క స్వీకారం అనేది కార్డుదారు క్రెడిట్ యోగ్యత యొక్క ప్రతికూల నివేదికలు లేకపోవడంపై ఆధారపడి ఉంటుంది.
III. ఫారెక్స్ కార్డులో జరిగిన ఏవైనా అపరాధాలను, లేదా ఇతరత్రా కార్డుదారు ఫారెక్స్ కార్డు సదుపాయము యొక్క ఉపసంహరణను బ్యాంక్ ఇతర బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలకు తెలియజేయవచ్చు.
IV. ప్రతికూల రిపోర్టులను అందుకున్న మీదట (కార్డుదారు లేదా అతని/ఆమె యొక్క కుటుంబ సభ్యుల క్రెడిట్ యోగ్యతకు సంబంధించి), బ్యాంక్, వ్రాతపూర్వకంగా 15 రోజుల ముందస్తు నోటీసు ఇచ్చిన తర్వాత, ఫారెక్స్ కార్డును రద్దు చేయవచ్చు, ఆ మీదట ఫారెక్స్ కార్డులోని మొత్తం నిల్వ సొమ్ము అదే విధంగా ఫారెక్స్ కార్డు

యొక్క వాడకం ద్వారా కలిగే ఏవేని తదుపరి ఛార్జీలు, ఫారెక్స్ కార్డుకు ఇంకా బిల్లు చేయబడనప్పటికీ, వెంటనే కార్డుదారుచే చెల్లించదగినవిగా అవుతాయి.

v. ఆర్థిక సహాయం ఎక్కడి నుండి అందుకోబడింది లేదా సమాచారం వెల్లడించబడిన బ్యాంకు ఏది లేదా ఆర్థిక ప్రతిపత్తి యొక్క పేరును కార్డుదారుకు వెల్లడి చేసే కర్తవ్యబాధ్యత బ్యాంక్ కు ఉండదు.

కార్డు వాడకమును రద్దు చేసే/ బ్లాక్ చేసే/ తిరస్కరించే హక్కు/ ఫారెక్స్ నిధుల ప్రాప్యతకు హక్కు

ఈ క్రింది ఘటనలలో ఏదైనా సంభవించినప్పుడు, కార్డు వినియోగాన్ని/ఫారెక్స్ నిధులకు ప్రాప్యతను తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఆపివేయడానికి/అడ్డుకోవడానికి/ తిరస్కరించడానికి బ్యాంకుకు హక్కు ఉంది:

i. ఇక్కడ ఇందులోని షరతులకు కట్టుబడి ఉండటంలో లేదా సమ్మతి వహించడంలో వైఫల్యం.
ii. కార్డుదారు ఏదైనా దివాలా కోరు, దివాలా ప్రక్రియ లేదా చర్యలు లేదా ఇలాంటి అవలక్షణమైన ప్రక్రియలకు లోబడి ఉండటం.
iii. కార్డుదారు యొక్క మరణము,
iv. ఎవరైనా వ్యక్తి ఫారెక్స్ నిధులను స్వీకరించడానికి/కార్డును ఉపయోగించడానికి హక్కుపరంగా అర్హులేనా అని నిర్ధారించాల్సిన అవసరం వచ్చినప్పుడు మరియు/లేదా
v. వర్తించే చట్టం, నియమాలు మరియు నిబంధనలు లేదా ఏదైనా తగిన అధికార యంత్రాంగం యొక్క దిశానిర్దేశం ద్వారా ఆవశ్యకమైనట్లుగా ఏవైనా ఇతర చర్యలు తీసుకోవడం.

ఇందులో ఏది ఎలా పేర్కొనబడి ఉన్నప్పటికిన్నీ, బ్యాంక్ ఏ సమయంలోనైనా, నోటీసు లేదా కారణం ఇవ్వకుండానే, కార్డుదారుచే అందించబడే అన్ని లేదా ఏవైనా సేవలను లేదా వాటి వినియోగాన్ని నిలిపివేయవచ్చు లేదా ముగించవచ్చు. ఈ షరతులు మరియు నిబంధనల యొక్క అన్ని నిబంధనలు వాటి అర్థానికి ప్రభావం కల్పించడానికి, కార్డుదారు సేవలను నిలిపివేయడం లేదా రద్దు చేయడం మరియు/లేదా సేవలను ఉపయోగించడం నుండి బయటనే ఉంటాయి మరియు కార్డును నిలిపివేయడం లేదా రద్దు చేసిన తర్వాత కూడా పూర్తిగా అమలులోనే నిలిచి ఉంటాయి. అటువంటి ఎత్తివేత లేదా రద్దు అనేది ఏది ఎలా ఉన్నప్పటికిన్నీ, కార్డుదారు యొక్క నిర్వర్తించాల్సిన లేదా విడుదల చేయాల్సిన ఏవైనా కర్తవ్య బాధ్యతలు లేదా నష్ట బాధ్యతలకు సంబంధించినంత వరకూ కార్డుదారు ఈ నిబంధనలకు కట్టుబడి ఉంటారు.

శాసించు చట్టము మరియు న్యాయపరిధి

ఈ షరతులు మరియు నిబంధనలు అలాగే కార్డుదారు కార్డును ఉపయోగించడం అనేది ఇండియా చట్టాలు, నియమాలు మరియు నిబంధనల ద్వారా శాసించబడతాయి. వివాదాలు అన్నియునూ ముంబై లోని న్యాయస్థానాల న్యాయపరిధి లోపున మాత్రమే పరిష్కారానికి లోబడి ఉంటాయి.

కార్డుదారు (మరియు/లేదా కార్డుదారు ద్వారా లేదా వారి క్రింద క్లెయిము చేస్తున్న ఎవరైనా వ్యక్తులు)చే ఏర్పాటు చేయబడిన ఈ షరతులు మరియు నిబంధనల నుండి ఉత్పన్నమయ్యే ఏదైనా క్లెయిము, చట్టపరమైన చర్య లేదా ప్రొసీడింగ్ అనేవి ఇండియా లోని ముంబై యందలి కోర్టులు లేదా ట్రిబ్యునళ్ళ దృష్టికి తీసుకురావాలని మరియు పక్షాలు అటువంటి కోర్టులు మరియు ట్రిబ్యునళ్ళ అధికార పరిధికి నిర్ద్వంద్వంగా లోబడి ఉంటాయని ఉభయ పక్షాలు (అంటే కార్డుదారు మరియు బ్యాంక్) ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

తీవ్రతతత్వం మరియు మినహాయింపు

ఈ షరతులు మరియు నిబంధనలలోని ప్రతి నిబంధన వేరు చేయదగినదిగా మరియు ఇతరాల నుండి భిన్నంగా ఉంటుంది మరియు ఏ సమయంలోనైనా, అటువంటి నిబంధనలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఏదైనా అధికార పరిధిలోని చట్టాల ప్రకారం ఏ విషయంలోనైనా చట్టవిరుద్ధమైనవి లేదా అమలు చేయలేనివిగా మారితే, మిగిలిన నిబంధనల చట్టబద్ధత, చెల్లుబాటు లేదా అమలు సామర్థ్యం ఏ విధంగానూ ప్రభావితం కాబోవు.

ఈ షరతులు మరియు నిబంధనల ప్రకారం బ్యాంకు చేసే ఎటువంటి చర్య, జాప్యం లేదా మినహాయింపు దాని హక్కులు, అధికారాలు మరియు పరిష్కారాలను లేదా అటువంటి హక్కులు, అధికారాలు లేదా పరిష్కారాల యొక్క ఇతరత్రా తదుపరి వినియోగాన్ని ప్రభావితం చేయదు. ఈ షరతులు మరియు నిబంధనల క్రింద ఉన్న హక్కులు మరియు పరిష్కారాలు క్రోడీకృతమైనవి మరియు చట్టం ద్వారా అందించబడిన ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు మినహాయింపు కావు.

అసైన్‌మెంట్ (అప్పగింత)

ఫారెక్స్ కార్డుకు సంబంధించి ఏదైనా లేదా అన్ని హక్కులు మరియు బాధ్యతలను కార్డుదారు సమ్మతి పొందకుండానే బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు తగినవారని భావించే ఎవరైనా తృతీయ వ్యక్తికి కేటాయించవచ్చు, బదిలీ చేయవచ్చు లేదా తెలియజేయవచ్చు అని కార్డుదారు అంగీకరిస్తున్నారు.

ఇతర విషయాలు

కార్డుదారుకు కొన్ని సదుపాయాలు, సభ్యత్వాలు మరియు సేవలను అట్టి రుసుముల విధింపుపై మరియు షరతులు మరియు నిబంధనలపై అందించే హక్కును బ్యాంకు కలిగి ఉంటుంది. ఇందులో ఏది ఎలా కలిగి ఉన్నప్పటికిన్నీ, ముందస్తు నోటీసుతో మరియు కార్డుదారుకు ఎటువంటి బాధ్యత లేకుండా ఎప్పుడైనా రుసుములను మాఫీ చేయడానికి లేదా తగ్గించడానికి మరియు అటువంటి ప్రయోజనాన్ని ఉపసంహరించుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది. ఈ షరతులు మరియు నిబంధనల ఉల్లంఘన కారణంగా కార్డు సభ్యత్వం ఏమైనా రద్దు చేయబడినట్లయితే, అటువంటి సదుపాయాలు మరియు సేవలు స్వయంచాలకంగా రద్దు చేయబడతాయి. అటువంటి సదుపాయాలు, సభ్యత్వాలు లేదా సేవలను నిర్వహించడంలో లోపం లేదా ఉల్లంఘన జరిగినా లేదా బ్యాంకు లేదా మర్చంట్ వ్యవస్థాపన లేదా ఏదైనా ఇతర తృతీయ పక్షం వాటిని నిర్వహించకపోయినా, కార్డుదారుకు బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించబోదు.

కార్డుదారు తన దరఖాస్తుపై అందించిన సమాచారాన్ని మరియు సర్వేల సమయంలో, వినియోగదారు నివేదికలతో సహా బాహ్య వనరుల నుండి సమాచారాన్ని, బ్యాంక్/ అనుబంధ సంస్థలు నిర్వహించే మార్కెటింగ్ నివేదికలు మరియు కార్యకలాపాల కోసం ఉపయోగించుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది. ఈ సమాచారాన్ని కార్డుదారుకు మార్కెటింగ్ ఆఫర్లను అభివృద్ధి చేయడానికి బ్యాంక్ పని చేసే కంపెనీలు ఉపయోగించగల మెయిలింగ్ జాబితాలను అభివృద్ధి చేయడానికి బ్యాంక్ ఉపయోగించుకోవచ్చు.

కార్డుపై ఎప్పటికప్పుడు అందించబడే పాలసీలు, ఫీచర్లు మరియు ప్రయోజనాలను కాలానుగుణంగా సవరించే హక్కు బ్యాంకుకు ఉంటుంది. సవరణలు/మార్పులు చేయబడిన తేదీకి ముందుగా కార్డును రద్దు చేయడం కోసం బ్యాంకుకు తిరిగి పంపించి ఉంటే తప్ప, కార్డు సభ్యుడు అటువంటి సవరణలు/మార్పులకు కట్టుబడి ఉంటారు.

చట్టం ద్వారా లేదా ఏదైనా ఇతర ఒప్పందం ద్వారా ఇవ్వబడిన సమకూర్చే సాధారణ హక్కు లేదా ఇతర హక్కుతో పాటుగా, బ్యాంకు, ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే, ఫారెక్స్ కార్డులోని బ్యాలెన్స్‌ను కార్డుదారు బ్యాంక్ మరియు/లేదా దాని గ్రూప్ కంపెనీలతో నిర్వహించబడే ఏదైనా ఇతర ఖాతా(ల)తో కలపవచ్చు లేదా ఏకీకృతం చేయవచ్చు మరియు అతని/ఆమె ఫారెక్స్ కార్డు క్రింద బ్యాంకుకు కార్డుదారు యొక్క బాధ్యత సంతృప్తి చెందడానికి లేదా అటువంటి ఇతర ఖాతా(ల) జమకు డబ్బును సమకూర్చవచ్చు లేదా బదిలీ చేయవచ్చు. కార్డుదారు దరఖాస్తు ఫారములో పేర్కొన్న విధంగా అతని/ ఆమె చిరునామాలో ఏదైనా మార్పు ఉంటే వెంటనే బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది. కమ్యూనికేషన్ కోసం సరియైన చిరునామా బ్యాంకుకు తెలియజేయబడిందని నిర్ధారించుకోవడం కార్డుదారు బాధ్యత మాత్రమే, మరియు తప్పు చిరునామా ఫలితంగా కార్డుదారు ఏదైనా నష్టానికి లేదా నష్టబాధ్యతకు గురైనట్లయితే బ్యాంకు అట్టి బాధ్యతలన్నింటినీ నిరాకరిస్తుంది.

కార్డుదారు తాను పొందే సదుపాయాలు/సేవల కోసం బ్యాంకు లేదా దాని అనుబంధ సంస్థలు కాలానుగుణంగా సూచించే అన్ని షరతులు మరియు నిబంధనలకు కట్టుబడి ఉండటానికి మరియు సమ్మతి వహించడానికి కార్డుదారు అంగీకరిస్తున్నారు మరియు మారుమూల నుండి లావాదేవీలను నిర్వహించడానికి సదుపాయాల ద్వారా లేదా వాటి ద్వారా నిర్వహించబడే అన్ని లావాదేవీలు ఇంటర్నెట్, వరల్డ్ వైడ్ వెబ్, ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్‌ఛేంజ్, కాల్ సెంటర్లు, టెలిసర్వీస్ ఆపరేషన్లు (వాయిస్, వీడియో, డేటా లేదా వాటి కలయిక అయినప్పటికీ) లేదా ఎలక్ట్రానిక్, కంప్యూటర్, ఆటోమేటెడ్ మెషీన్ల నెట్‌వర్క్ ద్వారా లేదా ఇతర టెలికమ్యూనికేషన్ మార్గాల ద్వారా, బ్యాంకు లేదా దాని అనుబంధ సంస్థలు అందించే అటువంటి సదుపాయాలు/ సేవల కోసం మరియు వాటి విషయంలో ఏర్పాటు చేయబడినప్పుడు, కాలానుగుణంగా సూచించబడే అటువంటి సదుపాయాలు/సేవల కోసం బ్యాంకు లేదా దాని అనుబంధ సంస్థలు సూచించిన షరతులు మరియు నిబంధనలకు కట్టుబడి ఉంటూ మరియు సమ్మతి వహించినప్పుడు చట్టబద్ధంగా కట్టుబడి మరియు చెల్లుబాటు అయ్యే లావాదేవీలు ఏర్పడతాయని ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు మరియు నిర్ధారిస్తున్నారు.

ఈ షరతులు మరియు నిబంధనలను మార్చుట

ఫారెక్స్ కార్డుపై అందించబడే ఈ షరతులు మరియు నిబంధనలు, ఫీచర్లు మరియు ప్రయోజనాలను ఎప్పుడైనా మార్చే హక్కు బ్యాంకుకు ఉంటుంది, వీటిలో ఇప్పటికే ఉన్న బ్యాలెన్స్‌లు, ఛార్జీలు లేదా రేట్లు మరియు లెక్కింపు పద్ధతులను ప్రభావితం చేసే మార్పులు మాత్రమే పరిమితమై ఉండవు.